# ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి

విద్యుత్ నియంత్రణ భవన్, 220/132/33 కే.వి. ఏ.పీ. కార్పొయిడ్స్ ఉప కేంద్రం
ప్రక్కన, దిన్నెదేవరపాడు రోడ్డు, కర్నూలు - 518 002, ఆంధ్రప్రదేశ్.
ఫోన్లు: 08518 - 294823,24,25,26


**PRESS NOTE**

## 2026-27 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ రిటైల్ టారిఫ్ & 2024-25 ఆర్థిక సంవత్సరానికి ట్రూ-అప్/డౌన్ మరియు పనితీరు సమీక్ష

**&&&&&&&**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC) ఛైర్మన్ శ్రీ పి.వి.ఆర్. రెడ్డి గారు (ఇన్‌చార్జి), ఈ రోజు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటైల్ టారిఫ్ ఆర్డర్‌ను, అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ట్రూ-అప్/డౌన్ మరియు పనితీరు సమీక్ష ఆర్డర్‌ను విడుదల చేశారు. విద్యుత్ పంపిణీ సంస్థలు దాఖలు చేసిన O.P. నంబర్లు 75, 76, 77 (2025) పిటిషన్లను, అదనపు వివరాలను సమగ్రంగా పరిశీలించి, ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని కమిషన్ ఈ ఆర్డర్‌ను జారీ చేసింది.

పూర్తి వివరాల కోసం www.aperc.gov.in వెబ్‌సైట్‌లో ఆర్డర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

### ఆర్డర్ యందు ప్రధాన అంశాలు.

1. విద్యుత్ పంపిణీ సంస్థలు 2026-27 సంవత్సరానికి రూ.17,508.17 కోట్ల ఆదాయ లోటు ఉంటుందని ప్రతిపాదించగా, కమిషన్ దానిని రూ.15,790.57 కోట్లకు పరిమితం చేసింది. ఈ లోటును వినియోగదారులపై భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వం భరించనున్నట్లు కమిషన్‌కు లిఖితపూర్వకంగా తెలియజేసింది. ఈ నిర్ణయంతో:

#### వినియోగదారులకు లభించే ప్రయోజనాలు

i. 2026-27 ఆర్థిక సంవత్సరానికి, రాష్ట్రంలోని ఏ వినియోగదారుల వర్గానికి కూడా టారిఫ్ పెంపు లేదు. అలాగే, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ట్రూ-అప్ ఛార్జీల విధింపును కూడా నివారించబడింది.

ii. సుమారు 1.13 కోట్ల గృహ వినియోగదారులు టారిఫ్ పెంపు నుంచి మినహాయింపబడ్డారు.

iii. దాదాపు 22 లక్షల మంది వ్యవసాయ రంగ వినియోగదారులు ఉచిత విద్యుత్ సరఫరాను పొందుతారు.

iv. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన సుమారు 22 లక్షల మంది వినియోగదారులు డీబీటీ (DBT) కింద ఉచితంగా లేదా రాయితీ టారిఫ్‌లకు విద్యుత్‌ను పొందుతారు.

v. వాణిజ్య వర్గం వినియోగదారుల టారిఫ్‌ను యూనిట్‌కు రూ. 12.25 నుండి రూ. 9.95కు తగ్గించడం జరిగింది, దీనివల్ల రాష్ట్రంలోని దాదాపు 2 లక్షల మంది వినియోగదారులు లబ్ధి పొందుతారు.

vi. కుటీర పరిశ్రమలకు లోడ్ పరిమితిని 10 హెచ్‌పి నుండి 20 హెచ్‌పికి పెంచడం జరిగింది. దీనివల్ల, దాదాపు 18 వేల మంది కుటీర పరిశ్రమల వినియోగదారులు రాయితీ టారిఫ్‌ను పొందుతారు.

2. **టారిఫ్ వర్గీకరణ మార్పులు**

i. రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ (RE) పరికరాల తయారీని ప్రోత్సహించే ప్రభుత్వ విధానం ప్రకారం, సోలార్ మాడ్యూల్ తయారీ పరిశ్రమకు ప్రత్యేక క్యాటగిరి ఏర్పాటు చేయడం జరిగింది.

ii. వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్స్ మరియు ప్రింటింగ్ ప్రెస్‌లను ప్రస్తుత వాణిజ్య క్యాటగిరి నుండి పారిశ్రామిక క్యాటగిరికి పునఃవర్గీకరించడం జరిగింది.

iii. జాతీయ రహదారులపై వీధి దీపాలను కేటగిరీ-II (వాణిజ్య) నుండి కేటగిరీ-IV(A) యుటిలిటీస్‌గా పునఃవర్గీకరించడం జరిగింది.

iv. ఈము పక్షుల స్లాటరింగ్ యూనిట్లను (>20HP) ఒక సీజనల్ ప్రాసెసింగ్ యూనిట్‌గా పరిగణించబడింది.

v. పౌల్ట్రీ ఫారాలలో క్యాప్టివ్ ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్‌ల ("సొంత పౌల్ట్రీ గ్రాస మిశ్రమ తయారీ కేంద్రం" లేదా "అంతర్గత పౌల్ట్రీ గ్రాస తయారీ కేంద్రం") కోసం యూనిట్‌కు రూ. 5.85/- టారిఫ్‌తో ప్రత్యేక సబ్-మీటర్‌ను ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వబడింది.

3. **విద్యుత్తు పంపిణి సంస్థల ప్రతిపాదనల తిరస్కరణలు:**

- 'సమయ-ఆధారిత' (టైం అఫ్ డే - ToD) వేళలను మార్చడానికి విద్యుత్తు పంపిణి సంస్థల ప్రతిపాదనను తిరస్కరించబడింది.
- సోలార్ రూఫ్ టాప్ (SRT) వినియోగదారులకు 'నాన్-టెలిస్కోపిక్' పద్ధతిలో బిల్లింగ్ చేయడానికి విద్యుత్తు పంపిణి సంస్థల ప్రతిపాదనను తిరస్కరించబడింది.
- 'గ్రీన్ పవర్' క్యాటగిరి తొలగించడానికి విద్యుత్తు పంపిణి సంస్థల ప్రతిపాదన తిరస్కరించబడింది.

4. **విద్యుత్తు పంపిణి సంస్థలకు జారీ చేసిన కీలక ఆదేశాలు:**

- భారత ప్రభుత్వం (GoI) తేది 03.07.2023న జారీ చేసిన ప్రామాణిక నిర్వహణ విధానం (SoP) ప్రకారం సబ్సిడీ వసూలులో ఆలస్యం అయితే వడ్డీని పొందే హక్కు విద్యుత్తు పంపిణి సంస్థలకు ఉంది. అలాగే, 2026-27 ఆర్థిక సంవత్సరానికి (FY) గాను విద్యుత్తు పంపిణి సంస్థలకు ప్రభుత్వం హామీ ఇచ్చిన రాయితీకి సంబంధించి, 03.07.2023 నాటి SoP అనుగుణంగానే ఆ రాయితీని లెక్కలోకి తీసుకోవాలని విద్యుత్తు పంపిణి సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరవచ్చు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన RDSS పథకం ఆమోద ప్రక్రియలో భాగంగా, పాత బకాయిలైన సబ్సిడీ మొత్తాలను మరియు ప్రభుత్వ శాఖల బకాయిలను 100 శాతం పూర్తిగా వసూలు చేయాలి, ఈ ప్రక్రియను వరుసగా 2026 ఆర్థిక సంవత్సరం మరియు 2025 ఆర్థిక సంవత్సరం నాటికి పూర్తి చేయాలని భారత ప్రభుత్వం (GoI) లక్ష్యాన్ని నిర్దేశించింది. తదనుగుణంగా, ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని (GoAP) సంప్రదించి తగిన చర్యలు చేపట్టాలని విద్యుత్తు పంపిణి సంస్థలకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి.
- ప్రైవేటు రంగం నుండి రావాల్సిన బకాయిలను సాధ్యమైనంత స్థాయిలో తగ్గించడానికి అవసరమైన వ్యూహాలను విద్యుత్తు పంపిణి సంస్థల కమిటీ రూపొందించాలి.
- విద్యుత్ ప్రమాదాలను తగ్గించడానికి, విద్యుత్తు పంపిణి సంస్థలు వివిధ ఉత్తర్వులు/ కార్యకలాపాలలో కమిషన్ ఆదేశాలను మరియు విద్యుత్ వినియోగ సంస్థలు, సాధారణ ప్రజల విద్యుత్ భద్రతకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన

జీవో.ఆర్.టి.నెం 147, తేది 05.12.2022 సూచనలను తప్పనిసరిగా పాటించాలి. విద్యుత్తు పంపిణి సంస్థలు మరియు APTRANSCO తమ వెబ్‌సైట్‌లలో, విద్యుత్ ప్రమాదాలకు సంబంధించి వినియోగదారులు నమోదు చేయడానికి ఒక ప్రత్యేక సదుపాయం ను ఏర్పాటు చేయాలి, తద్వారా సాధారణ ప్రజలు ఎక్కడైనా ప్రమాదకరమైన విద్యుత్ తీగలు /ట్రాన్స్‌ఫార్మర్లు/ ఇతర పరికరాలను గుర్తిస్తే వాటిని ఫొటోలు తీసి వెబ్‌సైట్‌లలో నమోదు చేయగలగాలి. అటువంటి విద్యుత్ తీగలు /ట్రాన్స్‌ఫార్మర్లు/ ఇతర పరికరాల స్థానాల గురించి విద్యుత్తు పంపిణి సంస్థలకు నివేదించడానికి, వారి WhatsApp నంబర్ల ద్వారా కూడా ఈ సదుపాయం అందుబాటులో ఉంచాలి. ఈ ఫిర్యాదులను విద్యుత్తు పంపిణి సంస్థలు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి.

5. **ఆర్డరుకు సంబంధించిన కీలక గణాంకాలు**

- **2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను డిస్కామ్‌లు దాఖలు చేసి, కమిషన్ ద్వారా నిర్ధారించబడిన రాబడి లోటు సారాంశం (రూ. కోట్లు)**

| Sl. No. | Item | SPDCL | CPDCL | EPDCL | For three DISCOMs |
|---|---|---|---|---|---|
| 1 | Revenue gap filed by the DISCOMs | 8,238.12 | 4,097.29 | 5,172.76 | 17,508.17 |
| 2 | Revenue gap determined by the Commission | 7,551.97 | 4,465.20 | 3,773.40 | 15,790.57 |
| **3** | **Difference (3=2-1)** | **-686.15** | **367.91** | **-1,399.36** | **-1,717.60** |

- **APSPDCL - 2026-27 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లోటు దాఖలు చేయబడింది మరియు ఆమోదించబడింది**

| Sl. No. | Item | Filing | Approved | Difference |
|---|---|---|---|---|
| | | (a) | (b) | (c) = (b)-(a) |
| **1** | **ARR** | **23,314.92** | **23,853.78** | **538.86** |
| 2 | Revenue with tariff modifications for certain categories | 14,016.06 | 14,544.98 | 528.92 |
| 3 | Non-Tariff Income after adjusting LPS paid to Gencos | 1,838.31 | 1,838.31 | 0.00 |
| 4 | Revenue from CSS and GSC | 189.65 | 189.65 | 0.00 |
| **5=(2)+(3)+(4)** | **Total Revenue** | **16,044.02** | **16,572.94** | **528.92** |
| **6=(1)-(5)** | **Revenue Gap for FY2026-27** | **7,270.90** | **7,280.84** | **9.94** |
| 7 | DBT to various consumers as per the Govt GOs | 504.26 | 504.26 | 0.004 |
| 8 | Distribution and RSB true-up for FY2024-25 | -210.01 | -476.29 | -266.28 |
| 9 | PP cost adjustments for FY2025-26 | 97.53 | 97.53 | 0.00 |
| 10 | FPPCA adjustments for FY2024-25 | 575.44 | 575.44 | 0.00 |
| 11 | Transmission cost True up/down for FY2024-25 | 0 | -429.80 | -429.80 |
| **12** | **DBT & adjustments** | **967.22** | **271.14** | **-696.08** |
| **13 = (6)+(12)** | **Net Revenue Gap for FY2026-27 after adjustments** | **8,238.12** | **7,551.97** | **-686.15** |

- **APCPDCL - 2026-27 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లోటు దాఖలు చేయబడింది మరియు ఆమోదించబడింది**

| Sl. No. | Item | Filing | Approved | Difference |
|---|---|---|---|---|
| | | (a) | (b) | (c) = (b)-(a) |
| **1** | **ARR** | **14,157.18** | **13,664.66** | **-492.52** |
| 2 | Revenue with tariff modifications for certain categories | 10,344.51 | 9,878.72 | -465.79 |
| 3 | Non-Tariff Income after adjusting LPS paid to Gencos | 613.27 | 613.27 | 0.00 |
| 4 | Revenue from CSS and GSC | 23.80 | 23.80 | 0.00 |
| **5=(2)+(3)+(4** | **Total Revenue** | **10,981.58** | **10,515.79** | **-465.79** |
| **6=(1)-(5)** | **Revenue Gap for FY2026-27** | **3,175.60** | **3,148.87** | **-26.73** |
| 7 | DBT to various consumers as per the Govt GOs | 631.94 | 631.94 | 0.00 |
| 8 | Distribution and RSB true-up for FY2024-25 | -256.45 | 388.84 | 645.29 |
| 9 | PP cost adjustments for FY2025-26 | 35.41 | 35.41 | 0.00 |
| 10 | FPPCA adjustments for FY2024-25 | 510.79 | 510.79 | 0.00 |
| 11 | Transmission cost True up/down for FY2024-25 | 0.00 | -250.65 | -250.65 |
| **12** | **DBT & adjustments** | **921.69** | **1316.33** | **394.64** |
| **13=(6)+(12)** | **Net Revenue Gap for FY2026-27 after adjustments** | **4,097.29** | **4,465.20** | **367.91** |

- **APEPDCL -2026-27 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లోటు దాఖలు చేయబడింది మరియు ఆమోదించబడింది**

| Sl. No. | Item | Filing | Approved | Difference |
|---|---|---|---|---|
| | | (a) | (b) | (c) = (b)-(a) |
| **1** | **ARR** | **21,269.35** | **21,639.84** | **370.49** |
| 2 | Revenue with tariff modifications for certain categories | 16,550.98 | 17,086.27 | 535.29 |
| 3 | Non-Tariff Income after adjusting LPS paid to Gencos | 567.29 | 567.29 | 0.00 |
| 4 | Revenue from CSS and GSC | 159.59 | 159.59 | 0.00 |
| **5=(2)+(3)+(4)** | **Total Revenue** | **17,277.86** | **17,813.15** | **535.29** |
| **6=(1)-(5)** | **Revenue Gap for FY2026-27** | **3,991.49** | **3,826.69** | **-164.80** |
| 7 | DBT to various consumers as per the Govt GOs | 720.04 | 720.04 | 0.00 |
| 8 | Distribution and RSB true-up for FY2024-25 | 1,662.72 | 726.13 | -936.59 |
| 9 | PP cost adjustments for FY2025-26 | -115.26 | -115.26 | 0.00 |
| 10 | FPPCA adjustments for FY2024-25 | -1,086.23 | -1,086.23 | 0.00 |
| 11 | Transmission cost True up/down for FY2024-25 | 0.00 | -297.97 | -297.97 |
| **12** | **DBT & adjustments** | **1,181.27** | **-53.29** | **-1,234.56** |
| **13 = (6)+(12)** | **Net Revenue Gap for FY2026-27 after adjustments** | **5,172.76** | **3,773.40** | **-1,399.36** |

- **Three DISCOMs - 2026-27 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లోటు దాఖలు చేయబడింది మరియు ఆమోదించబడింది**

| Sl. No. | Item | Filing | Approved | Difference |
|---|---|---|---|---|
| | | (a) | (b) | (c) = (b)-(a) |
| **1** | **ARR** | **58,741.45** | **59,158.29** | **416.84** |
| 2 | Revenue with tariff modifications for certain categories | 40,911.55 | 41,509.97 | 598.43 |
| 3 | Non-Tariff Income after adjusting LPS paid to Gencos | 3,018.87 | 3,018.87 | 0.00 |
| 4 | Revenue from CSS and GSC | 373.04 | 373.04 | 0.00 |
| **5=(2)+(3)+(4)** | **Total Revenue** | **44,303.46** | **44,901.89** | **598.43** |
| **6=(1)-(5)** | **Revenue Gap for FY2026-27** | **14,437.99** | **14,256.40** | **-181.59** |
| 7 | DBT to various consumers as per the Govt GOs | 1,856.24 | 1,856.24 | 0.00 |
| 8 | Distribution and RSB true-up for FY2024-25 | 1,196.26 | 638.68 | -557.58 |
| 9 | PP cost adjustments for FY2025-26 | 17.68 | 17.68 | 0.00 |
| 10 | FPPCA adjustments for FY2024-25 | 0.00 | 0.00 | 0.00 |
| 11 | Transmission cost True up/down for FY2024-25 | 0.00 | -978.43 | -978.43 |
| **12** | **DBT & adjustments** | **3,070.18** | **1,534.17** | **-1,536.01** |
| **13 = (6)+(12)** | **Net Revenue Gap for FY2026-27 after adjustments** | **17,508.17** | **15,790.57** | **-1,717.60** |

- **FY2026-27 కోసం కమిషన్ అంచనా వేసిన డిస్కామ్ వారీ సబ్సిడీ అవసరం**

| S. No. | Consumer Category | | Amount (Rs. Cr.) | | | |
|---|---|---|---|---|---|---|
| | | | APSPDCL | APCPDCL | APEPDCL | For three DISCOMs |
| 1 | I | **LT-Domestic** | 109.17 | 867.45 | 1,054.59 | 2031.21 |
| 2 | V | **LT-Agricultural & Related** | | | | |
| 3 | | i) Free power categories | 6,943.09 | 1,794.65 | 2,009.79 | 10,747.53 |
| 4 | | (ii): Aquaculture and Animal Husbandry | 226.02 | 482.69 | 758.66 | 1467.36 |
| 5 | | iii) Others | 2.56 | 4.09 | 3.65 | 10.30 |
| **6** | **Tariff Subsidy for FY2026-27** | | **7,280.84** | **3,148.87** | **3,826.69** | **14,256.40** |
| 7 | Tariff Concessions extended to various categories of consumers (excluding Ferro Alloys) as per GoAP orders for FY 2026-27 | | 504.26 | 631.94 | 720.04 | 1,856.24 |

| S. No. | Consumer Category | Amount (Rs. Cr.) | | | |
|---|---|---|---|---|---|
| | | APSPDCL | APCPDCL | APEPDCL | For three DISCOMs |
| 8 | Distribution and RSB true-up for FY2024-25 | -476.29 | 388.84 | 726.13 | 638.68 |
| 9 | PP cost adjustments for FY2025-26 | 97.53 | 35.41 | -115.26 | 17.68 |
| 10 | FPPCA adjustments for FY2024-25 | 575.44 | 510.79 | -1,086.23 | 0.00 |
| 11 | Transmission cost True up/down for FY2024-25 | -429.80 | -250.65 | -297.97 | -978.42 |
| **12** | **DBT & adjustments** | **271.14** | **1,316.33** | **-53.29** | **1,534.17** |
| **13** | **Total Subsidy for FY2026-27 (13) = (6)+(12)** | **7,551.97** | **4,465.20** | **3,773.40** | **15,790.57** |

**(By Order of the Commission)**

**స్థలం: కర్నూలు**
**తేదీ: 25-03-2026**

**Commission Secretary (I/c)**